



# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

శుక్రవారం, అక్టోబర్ 25, 2024

సంపుటి : 10 సంచిక :14 రంగారెడ్డి ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ పేజీలు 8 వెల 4/-


## ఉద్యోగుల డీఏ బకాయిలపై
# త్వరలో నిర్ణయం

భట్టితో చర్చించి చెబుతానన్న సీఎం రేవంత్.. ఉద్యోగ ఐకాసతో ముఖ్యమంత్రి సుదీర్ఘ భేటీ

- మార్చి దాకా ఆర్థిక అంశాలపై ఒత్తిడి తేవొద్దు.. ఇతర సమస్యలపై భట్టి నేతృత్వంలో కమిటీ
- దీపావళి తర్వాత కమిటీ సమావేశమవుతుంది.. ఆర్థికేతర అంశాలన్నీ సానుకూలంగా చేస్తాం
- జీవో 317పై క్యాబినెట్‌లో చర్చించి చెబుతాం.. ధర్నాలు చేస్తే కేసులు, అరెస్టులు ఉండవు
- ఉద్యోగ సంఘాల నేతలతో సీఎం వ్యాఖ్యలు.. 13 ఏళ్ల తరువాత ఐకాసతో సీఎం భేటీ ఇదే
- డిసెంబరు 9 నుంచి ఉద్యోగ ఆరోగ్య బీమా.. నేడు సింగరేణి కార్మికులకు దీపావళి బోనస్

హైదరాబాద్, అక్టోబరు 24 : రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు శుక్రవారం తీపి కబురు వచ్చే అవకాశం ఉంది. ఉద్యోగుల డీఏ బకాయిలపై ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో చర్చించి శుక్రవారం నిర్ణయం తీసుకుంటామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు. ఉద్యోగులకు రావాల్సినవి ఐదు డీఏలు పెండింగులో ఉండగా, గరిష్ఠంగా రెండు డీఏలు ఇచ్చేందుకు ప్రభుత్వం సుముఖంగా ఉందని ఉద్యోగ సంఘాల నేతలు చెబుతున్నారు. ఉద్యోగుల ఇతర సమస్యలను కూడా చర్చించి, తక్షణ పరిష్కారం చూపేందుకు భట్టి నేతృత్వంలో మరో ఉప సంఘాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ముఖ్యమంత్రి తెలిపారు. ఇందులో మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్‌బాబు సభ్యులుగా, ప్రత్యేక ఆహ్వానితుడిగా ప్రభుత్వ సలహాదారు కేశవరావు ఉంటారని

(మిగతా 2వ పేజీలో)



# నంబర్ 1-8 వరకు అరెస్టులు!



గత ప్రభుత్వంలోని కీలక నేతలు జైలుకే

- స్కాంల్లో ఒకటి దీపావళిలోపే పేలుతుంది
- బీఆర్ఎస్ ముఖ్యుల అక్రమాలపై ఫైళ్లు సిద్ధం
- ఎవరినీ వదలం.. సినిమా ముందుంది..
- మీరు హైదరాబాద్‌లో దిగేటప్పటికే సంచలనం
- కొరియాలో మీడియాతో మంత్రి పొంగులేటి

బీఆర్ఎస్ ప్రభుత్వంలో అక్రమాలకు పాల్పడిన నేతల అరెస్టులు తప్పవని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చెప్పారు. గత సర్కారులో కీలక నేతలు నంబరు 1 నుంచి 8 వరకు అందరినీ అరెస్టు చేస్తామని ప్రకటించారు. త్వరలోనే బాంబులు పేలతాయని బుధవారం ప్రకటించిన పొంగులేటి.. గురువారం నాటి సియోల్ పర్యటనలోనూ ఈ అంశంపై మాట్లాడారు. గత ప్రభుత్వంలో అక్రమాలకు పాల్పడిన ప్రముఖులకు సంబంధించిన ఫైళ్లు సిద్ధం అయ్యాయన్నారు. కుంభకోణాల్లో ఏదో ఒకటి దీపావళిలోపే టపాసులా పేలుతుందన్నారు. మీరు సియోల్ నుంచి హైదరాబాద్‌లో దిగేలోపే (26వ తేదీ ఉదయం) కొన్ని బాంబులు పడతాయని మీడియా ప్రతినిధులతో చెప్పారు. అన్నింటికీ పక్కా ఆధారాలున్నాయని, ఎవరినీ వదిలిపెట్టబోమని స్పష్టం చేశారు. గత ప్రభుత్వంలో అనేక అక్రమాలు జరిగాయన్నారు. ఫోన్‌ట్యాపింగ్, ధరణి, భూ అక్రమాలు, ఇతర నాలుగైదు కుంభకోణాలు చేశారని.. వీటిలో ఏదో ఒకటి దీపావళికి ముందే పేలుతుందని తెలిపారు. అక్రమార్కులను ఎలా శిక్షించాలన్నది చట్టం చూసుకుంటుందన్నారు. కుంభకోణాలు, అవినీతిలోని ఆస్తుల రికవరీని కూడా చట్టమే చూసుకుంటుందని చెప్పారు.

## సుప్రీంకోర్టు తదుపరి ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ ఖన్నా


- జస్టిస్ సంజీవ్ ఖన్నా నియామకానికి రాష్ట్రపతి ఆమోదముద్ర
- నవంబర్ 11న సీజేఐగా ప్రమాణ స్వీకారం
- నవంబర్ 10న ముగియనున్న జస్టిస్ చంద్రచూడ్ పదవీకాలం



2లో

## ఒకటి, రెండేళ్లు జైలుకు వెళ్లడానికైనా సిద్ధమే

- కాంగ్రెస్ నేతలు పెట్టే కేసులకు భయపడం
- పోలీసులు, అధికారులు.. అతి చేస్తే ఊరుకోం
- కాంగ్రెసోళ్లను ఉరికించి కొట్టే రోజులు దగ్గర్లోనే
- ఆ పార్టీ మోసాలను మహారాష్ట్రలోనూ చెప్పండి
- ఆదిలాబాద్ రైతు పోరుబాట సభలో కేటీఆర్



ఆదిలాబాద్, అక్టోబరు 24 : "అధికారం ఎవరికీ శాశ్వతం కాదు.. పోలీసులు తొందరపడి ఆగం కావద్దు.. న్యాయం, ధర్మం ప్రకారం పని చేయండి.. వచ్చేది మళ్లీ మా ప్రభుత్వమే.. ఎవరినీ వదిలి పెట్టేది లేదు.. పోలీసులైనా, అధికారులైనా అతి చేస్తే ఊరుకోం. పేర్లు రాసిపెట్టుకుని మరీ అధికారంలోకి రాగానే మిత్తితో సహా చెల్లిస్తాం" అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ హెచ్చరించారు. ఆదిలాబాద్‌లో గురువారం నిర్వహించిన రైతు పోరుబాట సభలో ఆయన ముఖ్య అతిథిగా మాట్లాడారు. కాంగ్రెస్ నేతలు పెట్టే కేసులకు భయపడబోమని, అవసరమైతే ప్రజల కోసం రెండేళ్లు జైలుకు వెళ్లడానికైనా

(మిగతా 2వ పేజీలో)



2లో

## మంత్రి లోకేశ్ చొరవ... ఏపీలో రెన్యువబుల్ ఎనర్జీ ప్రాజెక్టులకు సెరెంటికా గ్లోబల్ సిద్ధం

- ముంబయిలో లోకేశ్ బిజీ బిజీ
- సెరెంటికా గ్లోబల్ సంస్థ ప్రతినిధులతో సమావేశం
- ఏపీలో పెట్టుబడులకు ఆసక్తి చూపిన సెరెంటికా



2లో

## కాంగ్రెస్‌కు ఏటీఎంలా 'మూసీ పునరుజ్జీవం'

- పేదల ఇళ్లను కూల్చివేయడం దుర్మార్గం:బండి సంజయ్
- నేడు ఇందిరా పార్కు వద్ద బీజేపీ మహాధర్నా

## కూల్చివేతల బాధితులు కోర్టుకెళ్లొచ్చు: సుప్రీం

న్యూఢిల్లీ, అక్టోబరు 24: ఆస్తుల కూల్చివేతల కారణంగా నష్టపోయిన బాధితులు న్యాయస్థానాలను ఆశ్రయించవచ్చని గురువారం సుప్రీంకోర్టు తెలిపింది. న్యాయస్థానం ఆదేశాలను కాదని ఆస్తులను కూల్చివేసిన రాష్ట్ర ప్రభుత్వాలపై కోర్టు ధిక్కరణ చర్యలు చేపట్టడానికి మాత్రం నిరాకరించింది. సుప్రీంకోర్టు అనుమతి లేకుండా

(మిగతా 2వ పేజీలో)





## అమరావతికి రైలు మార్గం

- ఎర్రుపాలెం-నంబూరు మధ్య
- 57కి.మీ మార్గం.. 2,245కోట్లతో ఆమోదించిన కేంద్రం

# నాటి ఊట బావులు... నేటి డంపింగ్ కేంద్రాలా?

- బావులలో చెత్తను వేయడం పై అభ్యంతరాలను వ్యక్తం చేస్తున్న రైతులు
- చెత్త డంపింగ్ కేంద్రాన్ని నిరుపయోగంగా పెట్టి... బావులలో చెత్త వేస్తారా?
- చెత్త డంపింగ్ కేంద్రాన్ని ఎందుకు నిర్మించినట్లు... గ్రామ కార్యదర్శి చెప్పాలి









( భువనగిరి యాదాద్రి - వార్త మిర్రర్ ప్రతినిధి )

చెత్త డంపింగ్ కేంద్రాన్ని నిరుపయోగంగా పెట్టి, ఊట బావులను డంపింగ్ కేంద్రాలుగా మారుస్తున్న వైనం యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల పరిధిలోని గుడిమల్కాపురం గ్రామంలో చోటు చేసుకుంది. ఊట బావులలో చెత్త వేయడాన్ని స్థానిక రైతులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్న గ్రామపంచాయతీ సిబ్బంది తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. గ్రామంలోని చెత్తను సేకరించి డంపింగ్ యార్డ్ లో తడి, పొడి చెత్తగా వేరు చేయాల్సిన సిబ్బంది బద్ధకించి, చెత్తనంతా గ్రామంలోని ఊట బావులలో వేస్తూ చేతులను దులుపుకుంటున్నారు. గ్రామంలో చెత్త డంపింగ్ కేంద్రాన్ని నిరుపయోగంగా పెట్టి, ఊట బావులలో చెత్త వేస్తున్న వైనాన్ని గ్రామ కార్యదర్శి ఎలా సమర్థించుకుంటారని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.. గ్రామంలో సేకరించిన చెత్తని పచ్చని పొలాల మధ్యలో ఉన్న బావుల్లో పడవేస్తున్నారని స్థానికులు మండిపడుతున్నారు . ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా గ్రామపంచాయతీ అధికారులు పట్టించుకోవడం లేదని ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారు. చెత్తను బావులలో వేయడం వల్ల ఊర్లోని వీధి కుక్కలు స్వైర విహారం చేస్తూ..స్థానికంగా ఉన్న రైతుల పశువుల పై దాడి చేస్తున్నాయన్నారు. గ్రామం నుంచి సేకరించిన చెత్తను బావులలో వేసి అక్కడే నిప్పు పెట్టడం వల్ల వాటి నుంచి వెలువడే వాయు కాలుష్యం వల్ల స్థానిక రైతులకు శ్వాస సంబంధిత వ్యాధుల బారిన పడుతున్నారని తెలిపారు. గ్రామ డంపింగ్ యార్డ్ ను నిరుపయోగంగా పెట్టి, బావులలో చెత్త వేస్తున్న గ్రామపంచాయతీ పారిశుద్ధ్య సిబ్బందిపై, సిబ్బందిని పర్యవేక్షించడంలో విఫలమైన గ్రామ కార్యదర్శి పై మండల పంచాయతీ అధికారి తక్షణమే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని గుడిమల్కాపురం గ్రామస్తులు కోరుతున్నారు.

# అమరావతికి రైలు మార్గం

## ఎర్రుపాలెం-నంబూరు మధ్య 57కి.మీ మార్గం.. 2,245కోట్లతో ఆమోదించిన కేంద్రం



న్యూఢిల్లీ, గుంటూరు, అక్టోబరు 24 : అమరావతి 2.0. ఆరంభంలోనే కేంద్రం శుభవార్త చెప్పింది. రాజధాని అమరావతి రైలుమార్గానికి కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఈ ప్రాజెక్టు కోసం రూ. 2,245 కోట్లు మంజూరు చేసింది. గురువారం ఢిల్లీలో ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన కేంద్ర మంత్రివర్గ సమావేశం జరిగింది. అనంతరం రైల్వే నిలయంలో కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్....కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాసతో కలిసి తెలుగు మీడియాతో మాట్లాడారు. అనంతరం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు, ఎంపీలు దగ్గుబాటి పురందేశ్వరి, లావు శ్రీకృష్ణదేవరాయలతో మాట్లాడారు. రాబోయే నాలుగేళ్లలో అమరావతి రైలు మార్గాన్ని పూర్తిచేస్తామని అశ్వినీ వైష్ణవ్ తెలిపారు.

"అమరావతి రాజధాని నిర్మాణం అనేది ఏపీ ప్రజల కలల ప్రాజెక్టు. అందుకే.. ఈ నగరాన్ని రైల్వేతో అనుసంధానం చేయాలని నిర్ణయం తీసుకున్నాం. నవ్యాంధ్ర తొలి సీఎంగా అప్పట్లోనే చంద్రబాబు.. అమరావతికి కొత్త రైల్వే లైన్ ఏర్పాటు చేయాలని కోరారు. అది ఇప్పుడు, కూటమి ప్రభుత్వంలో సాకారం అవుతోంది" అని పేర్కొన్నారు. ఈ రైలుమార్గం నిర్మాణంతో అమరావతికి దేశంలోని అన్ని రాష్ట్రాలతో కనెక్టివిటి వస్తుందని పేర్కొన్నారు. వాస్తవానికి, రాష్ట్రంలో రైల్వే ప్రాజెక్టులను పురోగతిలోకి తీసుకురావాలని సీఎం చంద్రబాబు ఇప్పటికే పలు సమీక్షలు నిర్వహించారు. కేంద్ర రైల్వేమంత్రితో అనేక దఫాలు చర్చించారు. వీటన్నింటి ఫలితంగా అమరావతి మీదుగా ఎర్రుపాలెం – నంబూరు మధ్య నూతన రైలుమార్గాన్ని కేంద్ర కేబినెట్ ఎకనామిక్ ఎఫైర్స్ కమిటీ ఆమోదం తెలిపింది. 57 కిలోమీటర్ల పొడవున ఈ రైలుమార్గం నిర్మాణం జరగనుంది. దీని వలన 19 లక్షల మానవ పనిదినాలు జనరేట్ అవుతాయని, ఎంతోమందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని కేంద్ర రైల్వే శాఖ మంత్రి తెలిపారు.

### కొండపల్లికి మినహాయింపు

ఖమ్మం జిల్లా మధిరలోని ఎర్రుపాలెం – నంబూరు (అమరావతి) రైలుమార్గంలో కొండపల్లి రిజర్వు అటవీ ప్రాంతం కలవకుండా జాగ్రత్తలు తీసుకొన్నట్లు కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు. పరిటాల వద్ద మల్టీమోడల్ కార్గో టెర్మినల్ నిర్మిస్తామని, దీని వల్ల సరుకు రవాణాకు అదొక హబ్‌గా మారుతుందన్నారు. పర్యావరణహితంగా ఈ రైలుమార్గం నిర్మాణం చేస్తారు.

### కృష్ణానదిపై వంతెన నిర్మాణం

అమరావతి రైలుమార్గంలో 3.2 కిలోమీటర్ల పొడవున కృష్ణానదిపై వంతెన నిర్మిస్తారు. కొత్తపల్లి – వడ్డమాను గ్రామాల మధ్య దీనిని ఏర్పాటు చేస్తారు. హౌరా – చెన్నై మార్గంలో ఇప్పటికే ఉన్న బ్రిడ్జికి సమాంతరంగా మరొక బ్రిడ్జి అందుబాటులోకి వస్తుంది. ఇది ఎంతో క్లిష్టమైన పని అయినప్పటికీ రైలుమార్గంతో పాటే బ్రిడ్జి నిర్మాణాన్ని కూడా చేపట్టనున్నట్లు రైల్వే మంత్రి పేర్కొన్నారు.

# కాంగ్రెస్‌కు ఏటీఎంలా 'మూసీ పునరుజ్జీవం'

## పేదల ఇళ్లను కూల్చివేయడం దుర్మార్గం: బండి సంజయ్ నేడు ఇందిరా పార్కు వద్ద బీజేపీ మహాధర్నా



హైదరాబాద్, అక్టోబరు 24 : "మూసీ పునరుజ్జీవం" ప్రాజెక్టును కాంగ్రెస్.. ఏటీఎంలా వినియోగించుకోవాలనుకుంటోందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టు పేరిట ఎలా అడ్డగోలు దోపిడీకి పాల్పడిందో, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అలాగే చేస్తోందని ఆరోపించారు. గత ప్రభుత్వం చేసిన అప్పులకు వడ్డీలు చెల్లించడానికే కాంగ్రెస్ సర్కారు తంటాలు పడుతోందని.. ఈ పరిస్థితుల్లో మరో రూ.లక్షన్నర కోట్ల అప్పు చేసి మూసీ పునరుజ్జీవం పేరుతో పేదల ఇళ్లను కూల్చాలనుకోవడం దుర్మార్గమని మండిపడ్డారు. "నాబార్డ్ ఇచ్చిన ఆల్ ఇండియా రూరల్ ఫైనాన్షియల్ ఇన్‌క్లూజన్ సర్వే నివేదిక ప్రకారం రాష్ట్రంలో ఒక్కో కుటుంబంపై సగటున రూ.1,29,599 అప్పు ఉంది. ఇది, జాతీయ సగటు కంటే రూ.40 వేలు ఎక్కువ. దేశంలోనే అత్యధికం. మూసీ ప్రక్షాళనకు బీజేపీ వ్యతిరేకం కాదు. కానీ ప్రజలపై మోయలేని అప్పులు మోపి, పేదల ఇళ్లను కూల్చివేయడం సరికాదు"అని సంజయ్ పేర్కొన్నారు. మూసీ బాధితులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వ తీరును నిరసిస్తూ శుక్రవారం ధర్నాచౌక్ వద్ద బీజేపీ నిర్వహిస్తున్న మహాధర్నాను విజయవంతం చేయాలని సంజయ్ పిలుపునిచ్చారు.



## వరిధాన్యం కొనుగోలు సేకరణ కేంద్రాన్ని ప్రారంభించిన చైర్మన్లు వెన్‌రెడ్డిరాజు,చింతల దామోదర్‌రెడ్డి

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి అక్టోబర్ 24 : చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ యాడ్ వలిగొండ రోడ్డులో ఉన్న ప్రాథమిక వ్యవసాయ సహకరా పరపతి సంఘంలో సింగల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి అధ్యక్షతన మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. తనంతరం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రైతు సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ఉద్దేశం అన్నారు. రైతు తమ ధాన్య రాశులలో తాలు రాళ్లు మట్టి పెడ్డలు లేకుండా తేమ 17% లోపు ఉండేటట్లు చూసుకోవాలని అన్నారు. సన్న వ డ్లకు మద్దతు ధర 2320 బోనస్ 500 రూపాయలు మొత్తము 2820 మద్దతు ధర ప్రతి ఒక రైతు పొందాలని అన్నారు. రైతు పండించిన ప్రతి గింజను చివరి వరకు కొనాలని లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెళుతున్నది అని అన్నారు రైతులు బాగుంటేనే దేశం బాగుంటుంది దేశం బాగుంటేనే మన ప్రతి ఇల్లు సుఖసంతోషాలతో ఉంటది అన్నారు. అదేవిధంగా గిట్టుబాటు ధర కల్పించడమే కాకుండా రైతులు రుణాల బారిన బడి నష్టపోతున్నారు అనే ఆలోచనతో ఏ రాష్ట్రంలో ఎక్కడలేని విధంగా రెండు లక్షల మాఫీని చేసిన ప్రభుత్వం మన ప్రభుత్వం అన్నారు. కొన్ని అవకతవకల వల్ల రుణమాఫీ కానీ రైతులను కూడా ప్రభుత్వం ఆదుకుని రైతు రుణమాఫీ చేస్తుందని తెలియజేశారు మునుగోడు అభివృద్ధి లక్ష్యంగా ముందుకు వెళుతున్న మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో ప్రతి రైతు సంతోషంగా ఉంటున్నారని అన్నారు. రైతులకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా అధికారులు అందరూ మీ వెంటే ఉంటారు నాతోపాటు ప్రజా ప్రతినిధులు మీకు అండగా ఉండి అన్ని విధాలుగా సాయసహకారం అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిఒ శ్రీధర్,ఎమ్మార్వో హరికృష్ణ, ఏవో ముత్యాల నాగరాజు,కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షుడు సుర్వి నరసింహా గౌడ్,కౌన్సిలర్స్ ఎండీ బాబా షరీఫ్, కొరగొని లింగస్వామి, బండమీది మల్లేష్, కొయ్యడ సైదులు, కాసర్ల మంజుల శ్రీనివాస్ రెడ్డి, కామిశెట్టి శైలజ భాస్కర్,నాయకులు బొబ్బిల్ల మురళి, సురకంటి వెంకటరెడ్డి, ఊదరి నరసింహా, ఆవుల యేసు, ఎండీ యేజాస్, బండమీది వెంకటేష్, ఊదరి యాదయ్య, బొంగు మల్లేష్,దుబ్బాక శశిధర్ రెడ్డి, బొరం నర్సిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు..



## మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిపై గాదరి కిషోర్ చేసిన వ్యాఖ్యల మండిపడ్డ ఎన్ఎస్‌యుఐ

సికింద్రాబాద్, వార్త మిర్రర్ అక్టోబర్ 24.... ఎన్ఎస్ యు ఐ ఆధ్వర్యంలో ఉస్మానియా యూనివర్సిటీ లో గురువారం మంత్రి కోమటిరెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన గాదరి కిషోర్,,కంచర్ల భూపాల్ రెడ్డి దిష్టిబొమ్మ లను ఎన్ ఎస్ సి ఐ ఆధ్వర్యంలో దహనం చేశారు.ఎన్ ఎస్ యు ఐ ఉస్మానియా యూనివర్సిటీ అధ్యక్షుడు మేడ శ్రీను ఈ సందర్భంగా మాట్లాడుతూ మంత్రి కోమటిరెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన గాదరి కిశోర్,కంచర్ల భూపాల్ రెడ్డి తక్షణమే గాంధీభవ్ కీ వచ్చి ముక్కు నేలకు రాసి క్షమాపణ చెప్పాలి లెకుంటే రాష్ట్రంలో నిను ఎక్కడ తిరగనియం అన్ని హెచ్చరికలు జారీ చేశారు.ఉమ్మడి నల్గొండ, హైదరాబాద్ జలాల్లో ఉంటున్న ప్రజల కష్టాలు తీర్చదానికి మూసి ప్రక్షాళన దిశగా వెళ్తున్న సంధర్భలో బీఆర్ఎస్ పార్టీ అడ్డుకోవడం అనేది సిగ్గు చేటన్నారు.,నల్గొండ జిల్లా ప్రజలు జీవన మనుగడకి సమస్య గా మరినది మూసి. ఈ నదిలో ప్రవహించే నీరు అంత కూడా భూదంపోచంపల్లి, చౌటుప్పల్, చిట్యాల రామన్నపేట నకిరేకల్ సూర్యాపేట ప్రవహిస్తోంది అక్కడ ఉన్న సహజం వనరులు, వ్యవసాయం సాగు మరియు త్రాగు నీరు పూర్తిగా కలుశితమై అక్కడ జీవిస్తున్న ప్రజలకు అనేక రకాల ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. ఒ పక్క ఫ్లోరైడ్ మరో ప్రక డ్రైనేజ్ తో కూడుకున్న మూసి వాటర్ ఉమ్మడి నల్గొండ జిల్లలో సురక్షితంగా జీవించలేని పరిస్థితి నెలకొందన్నారు. ఈ సమస్యలు అధిగమించదానికి సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వన దూర దృష్టి తో ఆలోచించి మూసి ప్రక్షాళన చేస్తున్న క్రమంలో ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఉన్న ప్రజల జీవతలను ఆలోచించకుండా బీఆర్ఎస్ గాదరి కిషోర్, కంచర్ల భూపాల్ రెడ్డి అడ్డుకోవడం సిగ్గుమాలిన చర్య గా తీసుకోవాలని వీరిద్దరూ తక్షణమే బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వినయ్ ఏరుకాల, జిల్లా జనరల్ సెక్రెటరీ వికాస్,వర్కింగ్ ప్రెసిడెంట్ సాయి ఓంకార్ గౌడ్, వైస్ ప్రెసిడెంట్ ప్రకాష్,జనరల్ సెక్రెటరీ మోహన్ కుమార్, సికింద్రాబాద్ కాలేజీ ప్రెసిడెంట్ అభిరామ్,రోహన్, లోకేష్,ఓంప్రకాశ్, పవన్ తదితరులు పాల్గొన్నారు.



## పోచమ్మ తల్లికి ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే సంజయ్‌కుమార్

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి అక్టోబర్ 24 : జగిత్యాల జిల్లా రాయికల్ మండలం కిష్టంపేట గ్రామం లో శ్రీ బొంబాయి పోచమ్మ తల్లి దేవాలయం విగ్రహ ప్రతిష్ట మహోత్సవానికి హాజరై ప్రత్యేక పూజలు చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్. ఈ కార్యక్రమంలో నాయకులు జోగినిపల్లి తిరుపతి గౌడ్, ముకీద్ అడేపు హరికృష్ణ, గజేంగి వెంకటేష్, చాంద్ పాషా, రాజ రెడ్డి, జాన గోపి, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.



# గ్రామాల అభివృద్ధి రాజన్న లక్ష్యం

**- కాలనీ ప్రజలు సమన్వయంతో అభివృద్ధికి సహకరించాలి: మాజీ సర్పంచ్ కోన్ రెడ్డి నరసింహ**

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి గణేష్ సాగర్

సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఎన్.ఆర్ ఈజీఎస్ నిధులతో 4 వ వార్డులో సిసి రోడ్డు నిర్మాణం, వాటర్ పైప్ లైన్ పనులను పర్యవేక్షించిన నారాయణపూర్ మాజీ సర్పంచ్ కోన్ రెడ్డి నరసింహ. గ్రామాల అభివృద్ధి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి లక్ష్యమని కాలనీ ప్రజలు సమన్వయంతో అభివృద్ధికి సహకరించాలని కోరారు ఈ కార్యక్రమంలో వార్త మిర్రర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్స్ గొల్లూరి గణేష్ సాగర్, ఏలే భాస్కర్ నారాయణపూర్ గ్రామపంచాయతీ మాజీ ప్రజా ప్రతినిధులు రాసాల వెంకటేష్ సాగర్, సురపల్లి వెంకటేష్, సురపల్లి జోహార్, మాజీ కో ఆప్షన్ నెంబర్ సూరపల్లి మోహన్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు

## రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతిలో ఉన్న హెూం శాఖ.. విద్యాశాఖ ఘోర విఫలం

**బిఆర్ఎస్ యాదాద్రి జిల్లా నాయకులు డా, ర్యాకల శ్రీనివాస్**



**ఎన్ఎస్ఎస్ఎఫ్ మీడియా-భువనగిరి:**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతిలో ఉన్న రాష్ట్ర హెూం శాఖ లో రాష్ట్ర ప్రజలకు రక్షణ లేదు తెలంగాణ రాష్ట్ర నిత్యం హత్యలు, హత్యాచారాలు, దోపిడీలు, దాడులు మత కలహాలు, ఆలయాలపై దాడులు, రాష్ట్రంలో శాంతి భద్రతల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైంది అన్నారు, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతిలో మరొక్క శాఖ విద్యాశాఖ విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ లేదు. గురుకుల పాఠశాలలకు నిధులు లేవు, రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాల్లోని ప్రాథమిక పాఠశాలలో మౌలిక వసతులు లేవు, మరుగుదొడ్లు లేవు, పాఠశాల మేనేజ్మెంట్ కమిటీలు లేవు, పాఠశాలలో అల్పాహారం లేదు, పాఠశాలలో మెనూ పాటించే వారేలేదు, విద్యావ్యవస్థ అస్తవ్యస్తంగా తయారైందని అన్నారు ఒక రాష్ట్ర ముఖ్యమంత్రి చేతిలో ఉన్న హెూం శాఖ, విద్యాశాలు తెలంగాణ రాష్ట్రంలో అమలు చేయడంలో విఫలమయ్యారని అన్నారు బిఆర్ఎస్ జిల్లా నాయకులు డా, ర్యాకల శ్రీనివాస్



# ప్రతీ రైతుకు పరిహారం చెల్లిస్తాం

**- ఎమ్మెల్యే బిఎల్ఆర్**

మిర్యాలగూడ అక్టోబర్ 24:-( వార్త మిర్రర్) మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలోని వేములపల్లి, మాడుగులపల్లి మండలాల్లో అకాల వర్షాల వల్ల పంట నష్టం జరిగిన పంట పొలాలను వ్యవసాయ శాఖ అధికారులతో కలసి మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ రైతులతో కలసి నష్టపోయిన పంటలను పరిశీలించారు. జిల్లా కలెక్టర్ కు వీడియో కాల్ ద్వారా జరిగిన పంట నష్టాన్ని చూపించి నష్టపోయిన ప్రతీ రైతులు న్యాయం జరిగే విధంగా వారికి తగిన నష్టపరిహారం చెల్లించాలని కోరారు. అనంతరం రైతులతో మాట్లాడుతూ రైతులు ఎవ్వరూ అధైర్య పడవద్దని నష్టం జరిగిన ప్రతీ రైతుకి మేము అండగా ఉండి తగిన నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. రైతులు కష్టాల్లో ఉన్నారంటే ఎక్కడిదాకా నైనా వెళ్ళడానికి మేము సిద్ధంగా ఉన్నామని రైతులకు ధైర్యం ఇచ్చారు. అలాగే నష్టపోయిన ప్రతీ ఒక్క రైతు వివరాలు సేకరించి ఉన్నత అధికారులకు తెలియజేయాలని వారితో పాటు వచ్చిన అధికారులకు సూచించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.



# రక్తదానం ప్రాణదానంతో సమానం

మందమర్రి అక్టోబర్ 24: వార్త మిర్రర్ ప్రతినిధి

రక్తదానం చెయ్యడమంటే ప్రాణదానం చేయ్యాడంతో సమానమని జైపూర్ ఏసిపి వెంకటేశ్వర్లు తెలిపారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా గురువారం జిల్లాలోని చెన్నూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చెన్నూరు సర్కిల్ పరిధిలోని చెన్నూరు, కోటపల్లి, వేమనపల్లి మండలాలు పోలీసుల ఆధ్వర్యంలో, అదేవిధంగా జైపూర్ ఎస్టిపిపి లో శ్రీరాంపూర్ సర్కిల్ పరిధిలోని శ్రీరాంపూర్, జైపూర్, భీమారం పోలీసులు ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాలు నిర్వహించగా, ఈ కార్యక్రమాలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై, రక్తదాన శిబిరాలను ప్రారంభించి, అనంతరం రక్తదాతలకు ప్రశంస పత్రాలు అందించి, అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రక్తదానం మహాదానమని, రక్త దానంతో ఒక వ్యక్తి ప్రాణాలు నిలబెట్టగలమని తెలిపారు. ఆరోగ్యవంతుడైన వ్యక్తి మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేస్తే అతని ఆరోగ్యానికి సైతం ఎంతో శ్రేయస్కరమని తెలిపారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాల సందర్భంగా భారీ సంఖ్యలో రక్తదానం ఇచ్చిన వారికి ఆయన అభినందనలు తెలిపారు. రక్తదానమే కాకుండా అవయవ దానం వలన సైతం చాలామంది ప్రాణాలను కాపాడే అవకాశ ఉంటుందని, తప్పనిసరిగా అవయవదాయాన్ని సైతం మనం ఆదరించాలని కోరారు. ఈ సందర్భంగా రక్తదాన శిబిరాలలో పాల్గొని, రక్తదానం చేసిన రక్త దాతలను పాల్గొన్న పోలీస్ సిబ్బందిని సిపి ఎం శ్రీనివాస్ ఐపిఎస్ ఐజి అభినందించారు. ఈ కార్యక్రమంలో చెన్నూరు సిఐ రవీందర్, శ్రీరాంపూర్ సిఐ వేణు గోపాల్, జైపూర్ ఎస్ఐ శ్రీధర్, చెన్నూరు, కోటపల్లి, వేమనపల్లి, శ్రీరాంపూర్, భీమారం, జైపూర్ మండలాల ఎస్ఐ లు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పేద ప్రజల రక్తం తాగుతున్న ప్రైవేటు హాస్పిటల్స్

**పుట్టగొడుగుల వెలుస్తున్న స్కానింగ్ సెంటర్లు**

**స్కానింగ్ ల పేరిట రోగులను నిలువు దోపిడీ చేస్తున్న డాక్టర్లు**




కల్వకుర్తి అక్టోబర్ 24 వార్త మిర్రర్ ప్రతినిధి:- డాక్టర్ అంటే ఒక దేవుడి తో సమానం పేద ప్రజల జీవితాలతో ప్రైవేట్ హాస్పిటల్ లోని కొందరు డాక్టర్లు ఆటలాడుతున్నారు.కల్వకుర్తిలో ప్రైవేట్ ఆసుపత్రుల ఆగడాలకు అడ్డు అల్పు లేకుండా పోయిందనీ అని ప్రజలు ఆవేదన చెందుతున్నారు.ప్రైవేట్ హాస్పత్రిలోకి వెళితే పేషంట్ల జేబులకు చిల్లు పడటంతో పాటు వారు వేసే బిల్లులు చూస్తే గుండె జబ్బులు హార్ట్ ఎటాక్ వచ్చే విధంగా ఉంటాయి.హాస్పిటల్ లో చెల్లించే బిల్లుల కంటే బెడ్ చార్జీలే అధికంగా ఉన్నాయని ప్రైవేట్ హాస్పిటల్ లపై విమర్శలు వస్తున్నాయి. ప్రజలు.ప్రభుత్వ ఆసుపత్రులలో డాక్టర్లుగా కొనసాగుతూ ప్రజలకు వైద్యం అందించాల్సింది పోయి వారే పెద్ద పెద్ద కార్పొరేట్ స్థాయిలో ప్రైవేట్ ఆస్పత్రి నిర్మించుకొని వారి ఆస్పత్రిలకు రోగులను రిఫర్ చేసుకుంటున్నారు. పేషెంట్ హాస్పిటల్ కు పేషంట్ పోయే విధంగా ఏదో ఒక రకంగా భయభ్రాంతులకు గురిచేసి వారి డబ్బు సంపాదనే లక్ష్యంగా పనిచేస్తున్నారు.నెలకు ఒకసారి గర్భిణీ స్త్రీలు ఆసుపత్రిలో చూపించుకోవడానికి వెళు తుంటారు.అదే అదునుగా భావించిన డాక్టర్లు ప్రెగ్నెన్సీ స్కానింగ్ ల పేరిట ప్రతినెల గర్భిణీ స్త్రీల నుండి ముక్కు పిండి అధిక డబ్బులు వసూలు చేస్తున్నట్టు ప్రజల నుండి విమర్శలు వస్తున్నాయి.కనీసం ఒక గర్భిణీ స్త్రీ కి నెల ఖర్చు గతంలో వందలలో ఉండేది, ప్రస్తుత కాలంలో ఆ వందలు పోయి వేల దాకా వచ్చింది, ప్రతి నెల స్కానింగ్ పేరిట గర్భిణీ స్త్రీల నుండి 1000 రూపాయలు అదనంగా వసూలు చేస్తున్నట్లు ప్రజలు ఆవేదన చెందుతు న్నారు.ఇదే కాక లేనిపోని రోగాలను సృష్టించి రోగులను ఆసుపత్రికి వచ్చే వారిని భయభ్రాంతులకు గురిచేసి రిఫర్ పేరిట కమిషన్లకు కక్కుర్తి పడి హైదరాబాదులోని ఆసుపత్రికి తరలిస్తున్నారు.ఒక ఎమ్మారై స్కానింగ్ కి స్కానింగ్ సెంటర్ కి డాక్టర్లు చీటీ రాస్తారు.అనంతరం స్కానింగ్ చేసిన తర్వాత ఒక పేషెంట్ నుండి 5000 రూపాయల నుండి పైగా వసూలు చేస్తారు, అందులో 60% కమిషన్ డాక్టర్ కి ముట్ట చెప్తారని ప్రజల్లో విమర్శలు వెల్లువెత్తుతు న్నాయి.మా మూలు రోగాలకు కూడా కార్పొరేట్ ఆసుపత్రులకు రిఫర్ చేస్తున్నారని ప్రజలు ఆవేదనవ్యక్తపరుస్తున్నారు. నాగర్ కర్నూల్ జిల్లా వ్యాప్తంగా ప్రైవేట్ హాస్పిటల్ లో ఎలాంటి నిబంధనలు పాటించకుండా అధిక ఫీజులు వసూలు చేస్తూ ప్రజల రక్తం తాగుతున్నారని నాగర్ కర్నూల్ జిల్లా ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ప్రైవేట్ హాస్పిటల్ లో ఇష్టం వచ్చిన రీతిలో ఫీజులు వసూలు చేస్తూ వైద్యాన్ని వ్యాపార మయంగా చేస్తూ సొమ్ము చేసుకుంటు న్నారు.కనీస వసతులు ఉండట్లేదని ఆసుపత్రులలో ప్రధాన సమస్యలపై వైద్య ఆరోగ్యశాఖ దృష్టి సాధించడం లేదన్నారు. డాక్టర్లు లేక,సిబ్బంది లేకపోయినా కేవలం డాక్టర్ సర్టిఫికెట్లు మాత్రమే చూపించి ప్రైవేట్ ఆసుపత్రిలో నిర్వహించేందుకు అనుమతులు పొందుతున్నారు.కనీస వసతులు లేని ఆసుపత్రుల్లో గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ఆర్ఎంపీలకు, పీఎంపీలకు,అంబులెన్స్ డ్రైవర్లకు కమిషన్ల ఎర చూపించి పేషెంట్లను రప్పించుకుంటూ ఇష్టం వచ్చిన రీతిలో అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని ప్రజలు విమర్శిస్తున్నారు.ప్రైవేట్ ఆస్పత్రిలో ఏ పరీక్షకు ఎంత ఫీజు వసూలు చేయాలి ఏ శస్త్ర చికిత్సకు ఎంత డబ్బులు చెల్లించాలని బోర్డులను ప్రదర్శించాల్సి ఉంటుంది.కానీ ప్రైవేట్ హాస్పిటల్ లో వైద్య చికిత్స కోసం దేనికెంత చెల్లించాలని సూచించే బోర్డులు ఉండవు అసలు పెట్టరు.పుట్టగొడుగుల వెళ్తున్న డయాగ్నస్టిక్స్, ఫిజియోథెరపీ, ల్యాబ్లు ఫీజుల విషయంలో కూడా అడ్డగోలుగా వ్యవహరిస్తున్నారన్నారు.వైద్య ఆరోగ్యశాఖ నిర్వహించిన తనిఖీల్లో ఈ విషయాలను గుర్తించి పట్టించుకోకపోవడం లేదన్నారు కేవలం ఉన్నత అధికారుల నుంచి వచ్చిన ఆదేశాల మేరకే ఆ పరిధిలో మాత్రమే తనిఖీలు నిర్వహించి,తనిఖీలను కూడా అన్ని ఆసుపత్రుల్లో పూర్తి చేయక ముందే నిలిపివేశారు.చాలా వరకు దొంగ చాటుగా ఈ వ్యవహారం నడిపిస్తున్న ప్రైవేట్ ఆస్పత్రుల వారు ఊపిరిపీల్చు కుంటు న్నారు.అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీలు చేసి నిబంధనలు పాటించని హాస్పిటల్ లను సీజ్ చేయాలని జిల్లా వ్యాప్తంగా గర్భిణీ స్త్రీలు.వారి కుటుంబ సభ్యులు.ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. వైద్యశాఖ అధికారులు చొరవ తీసుకొని ఇట్టి దోపిడీని ఆపాలని ఈ విధంగా దోపిడీకి పాల్పడుతున్న హాస్పిటల్ లపై కఠిన చర్యలు తీసుకుని సీజ్ చేయాలని అధిక ఫీజులు ముక్కుపిండి వసూలు చేస్తున్న ఆసుపత్రులపై కూడా రహస్యంగా నిజ నిజాలు పరిశీలించి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ప్రవేట్ హాస్పిటల్ పై చర్యలు తీసుకోవాలని పేద ఉపశమనం కలిగించాలని నాగర్ కర్నూల్ జిల్లాప్రజలు అధికారులను వేడుకుంటున్నారు.

# సిఐటియుపై నిందలు వేస్తే చూస్తూ ఊరుకోం

**సిఐటియు రాష్ట్ర కార్యదర్శి ఎస్ వెంకట స్వామి**



మందమర్రి అక్టోబర్ 24: వార్త మిర్రర్ ప్రతినిధి జిల్లాలోని క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 22వ వార్డులో డిఎంఎఫ్టి నిధులతో రోడ్డు వేస్తే ఒక యూనియన్ అడ్డుకుంటుందని దుష్ప్రచారం చేస్తున్న స్థానిక కౌన్సిలర్ భర్త, స్థానిక యూట్యూబ్ రిపోర్టర్ ఎర్రబెల్లి రాజేష్ తన పద్ధతి మార్చుకోవాలని, నిజాయితీగా కార్మిక సమస్యలపై పోరాడుతున్న సిఐటియుపై దుష్ప్రచారం చేస్తే చూస్తూ ఊరుకోమని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర కార్యదర్శి ఎస్ వెంకటస్వామి తెలిపారు. గురువారం 22వ వార్డులో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రోడ్డు వేస్తున్నామని ప్రచారం చేస్తున్న పక్కన సిఐటియు యూనియన్ కార్యాలయం ఉన్నదని, గతంలోనూ ఆ యూనియన్ కార్యాలయం పక్కన ఉన్న ఖాళీ స్థలాన్ని కబ్జా చేసేందుకు రాజేష్ ప్రయత్నం చేశాడని ఆరోపించారు. సింగరేణి స్థలంలో ఉన్న చెట్లను ఏరియా యాజమాన్యం అనుమతి లేకుండా కొట్టివేయడం సరికాదు అన్నందుకు యూనియన్ పై నిందలు వేస్తూ, అక్కడి స్థానికులను తనకు అనుగుణంగా రెచ్చగొడుతూ, మాట్లాడిస్తూ, ప్రచారం చేసే విధానాలను సరైనవి కావని, ప్రజలకు వాస్తవాలు చెప్పాలని సూచించారు. రోడ్డు వేస్తున్నామని చెబుతున్న వార్డులో పారిశుద్ధ వ్యవస్థను ఇప్పటికీ పట్టించుకోలేదని, రానున్న ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని రాజేష్ నాటకాలు ఆడుతున్నారని ధ్వజమెత్తారు. ఈ విషయమై క్యాతనపల్లి మున్సిపల్ కార్యాలయంలో విచారిం చగా అసలు ఎలాంటి కాంట్రాక్ట్ పడలేదని అధికారులు చెబుతున్నారని, ఒకవేళ కాంట్రాక్ట్ పడిన కాంట్రాక్టర్ చేయవలసిన పనులను దగ్గరుండి చేయాల్సిన అవసరం రాజేష్ కు ఏమిటని ప్రశ్నించారు. సొంత యూట్యూబ్ ఛానల్ పెట్టుకుని, ఇతరులపై విమర్శించడం తప్ప, స్థానిక కౌన్సిలర్ సైతం ఈ విషయాన్ని బహిరంగంగా తప్పుపట్టడం లేదన్న విషయాన్ని స్థానిక ప్రజలు గమనించాలని కోరారు. యూనియన్ గా రోడ్డు నిర్మాణాన్ని తాము అడ్డుకుంటే దేనికన్నా సిద్ధంగా ఉంటామని, ఒకవేళ అడ్డుకుంటున్నామని నిరూపించకపోతే దేనికి సిద్ధంగా ఉంటారో అదే ప్రజలు చెప్పాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్టర్ కౌన్సిలర్ దగ్గరుండి చేయవలసిన పనులను కౌన్సిలర్ భర్తగా రాజేష్ పర్యవేక్షిస్తూ అధికార దుర్వినియోగానికి పాల్పడం అతనికే తగినదని విమర్శించారు. అధికారంలో ఉన్న పార్టీలోకి మారుతూ, పబ్బం గడుపుతున్న రాజేష్, సిద్ధాంత పరంగా కార్మిక సమస్యలపై పోరాడుతున్న యూనియన్ ను విమర్శించడం మానుకోవాలని సూచించారు. స్థానిక వార్డులో ఉన్న సమస్యలను ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకెళ్లి, పరిష్కరించడంలో రాజేష్ శ్రద్ధ చూపాలని, అవసరమైతే ఈ సమస్యను ప్రజాప్రతినిధుల ముందు మాట్లాడడానికి సైతం సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. కార్మికుల, ప్రజల సంక్షేమానికి, అభివృద్ధికి తాము, తమ యూనియన్ ఎప్పుడు అడ్డంకిగా ఉండదని, అవసరమస్తే ప్రజల కోసం ఎంతటి త్యాగానికైనా తాము సిద్ధంగా ఉంటామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు వడ్లకొండ ఐలయ్య, అలవాల సంజీవ్, సంకె వెంకటేష్, శ్రీధర్, దొండ నవీన్, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# నేరాల నియంత్రణకే పోలీస్ కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం



మందమర్రి అక్టోబర్ 24: వార్త మిర్రర్ ప్రతినిధి నేరాలను నియంత్రించేందుకే పోలీసుల ఆధ్వర్యంలో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని మందమర్రి సిఐ కే శశిధర్ రెడ్డి తెలిపారు. రామగుండం కమీషనర్ ఎం శ్రీనివాస్ ఐపిఎస్ ఐజి, మంచిర్యాల ఏసిపి ఏ భాస్కర్ ఐపీఎస్, బెల్లంపల్లి ఏసిపి ఏ రవికుమార్ ఆదేశాల మేరకు గురువారం పట్టణంలోని 3వ వార్డు చైతన్య నగర్(ఫిల్టర్ బెడ్) ఏరియాలో పోలీస్ కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మందమర్రి సిఐ కే శశిధర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజల రక్షణ, భద్రత పోలీసుల బాధ్యత అని, సమీపంలో ఎవరైనా కొత్త వ్యక్తులు నివాసం ఉన్న, సంచరించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ముఖ్యంగా యువత చెడు అలవాట్లకు ముఖ్యంగా గంజాయి, మద్యం, డ్రగ్స్ లకు బానిసలుగా మారి, తమ జీవితాలను పాడు చేసుకోకూడదని, చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడకూడదన్నారు. ఈ సందర్భంగా గంజాయి ఇతర మత్తు పదార్థాలు ఉండే అనుమానాస్పద ప్రదేశాలలో తనిఖీలు నిర్వహించారు. ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని లేదా డయల్ 100 కాల్ చేయాలని సూచించారు. ఇటీవల కాలంలో సైబర్ నేరాలు అధికమయ్యాయని మోసగాళ్ల ఫోన్ కాల్స్, సందేశాలు, వాట్సప్ లింకులు, కాల్స్ ల పట్ల అప్రమత్తంగా ఉండి,స్పందించకూడదని తెలిపారు. ప్రతి ఒక్కరు రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని,డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండి తప్పనిసరిగా హెల్మెట్ ధరించి, వాహనం నడపాలని సూచించారు. గ్రామంలో మరింత రక్షణ కొరకు సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని, సీసీ కెమెరాలు ఏర్పాటుకు పోలీసుల సహకారం ఉంటుందని, భద్రతాపరమైన అంశాలలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు.ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యక్రమాలు పాల్పడితే కఠిన చర్యలు తప్పవన్నారు. సైబర్ నేరాలు, బాల కార్మిక వ్యవస్థ, ఫోక్సో కేసుల నమోదు, శిక్షలు, రోడ్డు ప్రమాదల నివారణ, ఆత్మహత్యలు, లైంగిక వేధింపులు, గంజాయి వంటి సమాజాన్ని పట్టి పీడిస్తున్న దురాచారాలపై అదేవిధంగా వివిధ చట్టాలపై ప్రజలను చైతన్యం చేస్తూ, షీ టీం, డయల్ 100 గురించి అవగాహన కల్పించారు. ఈసందర్భంగా సరైన ధృవపత్రాలు లేని 38 ద్విచక్ర వాహనాలు గుర్తించి, వాటిని స్వాధీనం చేసు కోవడం జరిగిందని, అదేవిధంగా ఏరియాలో అక్రమంగా మద్యం అమ్మకాలు నిర్వహి స్తున్న వారి నుండి మద్యం స్వాధీనం చేసుకొని, కేసు నమోదు చేయడం జరిగింద న్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్ఐ ఎస్ రాజశేఖర్, కాసీపేట ఎస్ఐ వి ప్రవీణ్ కుమార్, దేవపూర్ ఎస్ఐ , పట్టణ ఏఎస్ఐ నూనె శ్రీనివాస్, సర్కిల్ పరిధిలోని పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## ప్రభుత్వ, ప్రైవేటు పరీక్షా కేంద్రాలను పరిశీలించిన జిల్లా కామన్ పరీక్షల విభాగం

మిర్యాలగూడ అక్టోబర్ 24:-( వార్త మిర్రర్) మిర్యాలగూడ మండలం ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలో జరుగుతున్న సమ్మేటివ్ 1 పరీక్షలను గురువారం జిల్లా కామన్ పరీక్షల విభాగం సెక్రటరీ కొమ్ము శ్రీను, సెక్టోరల్ ఆఫీసర్ రామచంద్రయ్య పరిశీలించారు. మండలంలోని కేజీబీవీ పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యాద్గారుపల్లి, పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల షాబునగర్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బకాల్వాడ, చైతన్య టెక్నో స్కూల్, ఎస్వీ మోడల్ స్కూల్, ఎస్పిఆర్ స్కూళ్లను లను సందర్శించిపరిశీలించారు. పరీక్షల నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి లావూరి బాలు, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు

## రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయండి

**- బెల్లంపల్లి ఏసిపి ఏ రవికుమార్**



మందమర్రి అక్టోబర్ 24: వార్త మిర్రర్ ప్రతినిధి పోలీసు అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా జిల్లాలోని బెల్లంపల్లి పట్టణంలోని స్థానిక పద్మశాలి భవన్ లో శుక్రవారం మెగా రక్తదాన శిబిరం నిర్వహించడం జరుగుతుందని ఈ రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలని బెల్లంపల్లి ఏసిపి ఏ రవికుమార్ గురువారం ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ మెగా రక్తదాన శిబిరానికి రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్ ఐపిఎస్ ఐజి,మంచిర్యాల డిసిపి ఎ భాస్కర్ ఐపీఎస్, సబ్ డివిజనల్ పోలీస్ అధికారులు హాజరవుతున్నట్లు తెలిపారు. రోడ్డు ప్రమాదం బాధితులు,సికిల్ సెల్ వ్యాధిగ్రస్తుల సౌకర్యార్థం ఈ రక్తదాన శిబిరాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. రక్తదానం చేయడం వల్ల వ్యక్తి ప్రాణాలు కాపాడిన వారమవుతామని, అందుకే ప్రతి ఒక్కరు రక్తదానం చేసి, ప్రాణదాతలు కావాలని పిలుపునిచ్చారు.పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించబోయే ఈ రక్తదాన శిబిరానికి యువత,రక్తదాన దాతలు ముందుకు వచ్చి సహకరించాలని ఆయన కోరారు.



## బెల్లంపల్లి మార్కెట్ కు గుండా మల్లేష్ పేరు పెట్టాలి

మందమర్రి అక్టోబర్ 24: వార్త మిర్రర్ ప్రతినిధి

జిల్లాలోని బెల్లంపల్లి పట్టణంలో నూతనంగా నిర్మించిన ఇంటిగ్రేటెడ్ మార్కెట్ కు మాజీ ఎమ్మెల్యే గుండా మల్లేష్ పేరు పెట్టాలని సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ కోరారు. ఈమేరకు గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా జాయింట్ కలెక్టర్ సభావత్ మోతిలాల్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఉమ్మడి అదిలాబాద్ జిల్లా నుండి 3 పర్యాయాలు అసిఫాబాద్ నియోజకవర్గం ఎమ్మెల్యేగా, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కు శాసనసభ పక్ష నాయకునిగా, జిల్లాలోని బెల్లంపల్లి నియోజకవర్గానికి మొట్టమొదటిసారి ఎమ్మెల్యేగా, మొత్తం నాలుగు పర్యాయాలు ఎమ్మెల్యేగా ఈ జిల్లా నుండి ఎన్నికైన దివంగత నేత, మాజీ ఎమ్మెల్యే గుండా మల్లేష్ పేరును బెల్లంపల్లి పట్టణంలో నూతనంగా నిర్మించిన ఇంటిగ్రేటెడ్ మార్కెట్ కు పెట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మేకల దాస్, జోగుల మల్లయ్య, లింగం రవి, జిల్లా సమితి సభ్యులు ఆడెపు రాజమౌళి, మిట్టపల్లి పౌలు, దేవి పోచన్న, బొంతుల లక్ష్మీనారాయణ, గుండ చంద్రమాణిక్యం, బియ్యాల ఉపేందర్, చాడా మహేందర్ రెడ్డి, నాయకులు పూజారి రామన్న, కొత్తపల్లి మహేష్, సిరికొండ రాయమల్లు లు పాల్గొన్నారు.




## బిఆర్ఎస్ నాయకులు తొర్రి హరికృష్ణ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకల్లో పాల్గొన్న బిఆర్ఎస్ జిల్లా నాయకులు డా, ర్యాకల శ్రీనివాస్

భువనగిరి వార్త మిర్రర్ ప్రతినిధి గణేష్ సాగర్

భువనగిరి మండలం గూడూరు గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు తొర్రి హరికృష్ణ కుమారుడి జన్మదిన వేడుకల్లో పాల్గొన్న బిఆర్ఎస్ జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ చిన్నారిని ఆశీర్వదిస్తూ..! విద్యతో పాటు పరివర్తన నడవడిక సమాజం పట్ల,తల్లిదండ్రుల పట్ల గౌరవంతో చదువు చెప్పే ఉపాధ్యాయుల పట్ల గౌరవ మర్యాదలతో పెరగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ చిన్నారిని ఆశీర్వదించారు డా, ర్యాకల శ్రీనివాస్



## నేడు కార్మికులకు పిఎల్ఆర్ బోనస్ చెల్లింపు

మందమర్రి అక్టోబర్ 24: వార్త మిర్రర్ ప్రతినిధి సింగరేణి కార్మికులకు యాజమాన్యం పిఎల్ఆర్ బోనస్ (దీపావళి బోనస్) శుక్రవారం కార్మికుల ఖాతాలో జమ చేయడం జరుగుతుందని సింగరేణి యాజమాన్యం గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా ఏఐటియుసి అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య , ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్, ఐఎన్టీయూసీ సెక్రటరీ జనరల్ బి జనక్ ప్రసాద్, సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంద నరసింహారావు, బిఎంఎస్ అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య లు వేర్వేరు ప్రకటనల్లో మాట్లాడుతూ, జాతీయ కార్మిక సంఘాలు కలిసి చేసిన పోరాట ఫలితంగానే కార్మికులకు 93,750 రూపాయల పిఎల్ఆర్ (దీపావళి బోనస్) చెల్లించడం జరుగుతుందని ఇది కార్మిక విజయమని తెలిపారు. కాగా ఈ బోనస్ దసరా ముందు కోలిండియాలో చెల్లిస్తుండగా, సింగరేణిలో మాత్రం దీపావళి పండుగ ముందు చెల్లించడం జరుగుతుంది. గత సంవత్సరం కన్నా 8750 రూపాయలు అధికంగా పిఎల్ఆర్ బోనస్ చెల్లించేందుకు ఏఐటీయూసీ, సిఐటియు, హెచ్ఎంఎస్, బిఎంఎస్ నాలుగు జాతీయ కార్మిక సంఘాలు కోలిండియా, సింగరేణి యాజమాన్యంతో ఒప్పందం చేసుకున్నాయి. కాగా శుక్రవారం కార్మిక ఖాతాలో దీపావళి బోనస్(పిఎల్ఆర్) బోనస్ కార్మికుల బ్యాంక్ ఖాతాలలో జమ కానున్నాయి.



## అయోధ్య గ్రామంలో గౌడ సంఘం సమావేశం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి అక్టోబర్ 24

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం అయోధ్య గ్రామంలో రాయికల్ మండల తెలంగాణ గౌడ సంఘం ఆధ్వర్యంలో బుధవారం రోజు అయోధ్య గ్రామ గౌడ సంఘం సమావేశాన్ని నిర్వహించి, పలు అంశాలను ఏకగ్రీవంగా తీర్మానించారు. ఈ సందర్భంగా గౌడ సంఘం నాయకులు మాట్లాడుతూ... ప్రస్తుత తెలంగాణ ప్రభుత్వం గీత కార్మికులకు పెండింగ్ ఎక్స్ గ్రేసియా పంపిణీ చేయాలని, గీత కార్మికులకు ఐడెంటి కార్డు జారీ చేయాలని, గౌడ సంఘ పరిధిలోని రెవెన్యూ భూములను సభ్యుల పేరిట రిజిస్ట్రేషన్ చేయాలని, గీత కార్మికులకు ప్రభుత్వం ఐదు వేల రూపాయల పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాయికల్ మండల తెలంగాణ గౌర సంఘం అధ్యక్షుడు ఉత్కం సాయగౌడ్, ప్రధాన కార్యదర్శి జోగిని పెల్లి తిరుపతి గౌడ్, ఉపాధ్యక్షులు కొత్తకొండ లింగం గౌడ్, నాగుల మల్లయ్య గౌడ్, కార్యదర్శి సురేష్ గౌడ్ మరియు సంఘ కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి ఎస్సీవర్గీకరణ చేయడం మందకృష్ణ మాదిగ కు ఇష్ట లేదు

## రాష్ట్రంలో మాదిగలకు 12 శాతం రిజర్వేషన్ ఇవ్వాలి

## మాదిగ జేఏసీ వ్యవస్థాపకులు పిడమర్తి రవి



దేవరకొండ అక్టోబర్ 24 వార్త మిర్రర్ తెలంగాణ రాష్ట్రంలో మాదిగలకు 12 శాతం రిజర్వేషన్ ఇవ్వాలని జిల్లాల వారీగా ఎస్సీ వర్గీకరణ చేయాలని గురువారం నాడు దేవరకొండ నియోజకవర్గంలో మాదిగల అసెంబ్లీ నియోజకవర్గాల సమ్మేళనం దేవరకొండ ఐబి లో జరిగింది. మాదిగ జేఏసీ నియోజకవర్గ ఇన్చార్జి శెట్టిపల్లి చిరంజీవి యూత్ అధ్యక్షులు నాగిళ్ళ రవి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి పిడమర్తి రవి మాదిగ జేఏసీ వ్యవస్థాపకులు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి వర్గీకరణ చేయడం మందకృష్ణ కు ఇష్ట లేదు ఎందుకంటే మందకృష్ణ మాదిగ వర్గీకరణ బిజెపితో సాధించుకొని రాజకీయాల లబ్ది పొందాలని చూస్తున్నట్టుగా అనిపిస్తుంది. 1994లో ప్రారంభమైనటువంటి ఏబిసిడి ఉద్యమం ఇప్పటికి ఇప్పుడు ఉన్నటువంటి మాదిగ జనాభా కు చాలా తేడా ఉందని అందుకే మాదిగ చేసి తెలంగాణ రాష్ట్రంలో 12% రిజర్వేషన్ డిమాండ్ చేస్తుందని పిడమర్తి రవి తెలిపారు ఆంధ్రప్రదేశ్లో బిజెపి టిడిపి జనసేన ఎంఆర్పిఎస్ కూటమిగా ఏర్పడి అదికార%శీ% వచ్చిన విషయం అందరికి తెలిసిందే ఎందుకు కృష్ణ మాదిగ చంద్రబాబునాయుడు పైన ఉద్యమం చేయడంలేదు అని పిడమర్తిరవి అన్నారు కృష్ణ మాదిగ సీఎం చంద్రబాబు అక్కడ వర్గీకరణ చేసి తెలంగాణ ముఖ్యమంత్రి పైన ఒత్తిడి తీసుకొస్తే బాగుండేది. అట్లా కాకుండా ఇప్పటికే వర్గీకరణ పైన నాలుగు అడుగులు ముందుకు వేసినటువంటి సీఎం రేవంత్ రెడ్డిని మాదిగ ద్రోహి అనడం సరైనది కాదు అని కృష్ణ మాదిగని డిమాండ్ చేశారు సుప్రీంకోర్టు తీర్పు తర్వాత అసెంబ్లీలో నడిచిపోయే వ్యక్తి కాళ్లలో కట్టేయడమేనని అన్నారు ఇప్పటికైనా సీఎం చంద్రబాబును కలిసి వర్గీకరణ పై ఆంధ్రాలో నువ్వు ఎవరికి మద్దతు తెలిపినవో తెలుసు సీఎం రేవంత్ రెడ్డి గారు వర్గీకరణ ప్రకటన చేయడం ఉత్తమ్ కుమార్ రెడ్డి నాయకత్వంలో మంత్రివర్గ ఉప సంఘం వేయడం మాల మాదిగల మధ్య ఉద్యోగాలలో ఉన్న లెక్కని రాష్ట్ర ప్రభుత్వం అడగడం ఏక సభ్య కమిషన్ జడ్జిగా వేయడం ఇటువంటి చర్యలు మాదిగలకు ద్రోహం చేసినాడు గా కృష్ణ మాదిగ ఎట్లా అనిపిస్తుందో నాకు అర్థం కావట్లేదని అన్నారు కృష్ణ మాదిగ చర్యలు రేవంత్ రెడ్డి గారిని నడిచిపోతుంటే కాలుల కట్టేసినట్టుగానే అనిపిస్తుంది ఉన్నది ఏబిసిడి చేయాలని రేవంత్ రెడ్డి వర్గీకరణ చేయడం ఖాయమని పిడమర్తి రవి అన్నారు చిత్తూరు లో చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ ఆంధ్రలో ఎస్సీ వర్గీకరణ జిల్లాల వారిగా చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది రాష్ట్రంలో వర్గీకరణ చట్టము భవిష్యత్తులో అమలు ఇవన్నీ జరుగుతాయి దేశవ్యాప్తంగా వర్గీకరణ పైన కృష్ణ మాదిగ ఎందుకు బిజెపి పైన మాట్లాడటం లేదో అర్థం చేసుకోవాల్సిందిగా కోరుతున్నా ఎంతసేపటికి ఉద్యమాలు బిజెపిని బలోపేతం చేయడానికి ఉండే తప్పించి నిజానికి వర్గీకరణ దేశవ్యాప్తంగా అమలు జరపాలని ఇప్పటికైనా కృష్ణ మాదిగ మాదిగ జాతి ప్రజల కోసం ఆంధ్రలో ఏబిసిడి కోసం దేశవ్యాప్తంగా వర్గీకరణ కోసం బిజెపి పైన ఒత్తిడి చేయాలని డిమాండ్ చేస్తా తెలంగాణ రాష్ట్రంలో మాదిగలకు 12 శాతం రిజర్వేషన్ జిల్లాల వర్గీకరణ చేయడం కోసం మాదిగ జేఏసీ విస్తృతంగా కార్యక్రమాలు నిర్వహిస్తుందని కచ్చితంగా వర్గీకరణ సాధిస్తుందని సందర్భంగా తెలిపారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు మాదిగ జేఏసీ జిల్లా అధ్యక్షులు కూరుపాటి సుదర్శన్ మాదిగ జేఏసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఇరిగి గురునాథం. మాదిగ జేఏసీ దేవరకొండ యూత్ అధ్యక్షులు నాగిల్ల రవి దేవరకొండ మాదిగ జేఏసీ అధ్యక్షులు సిహెచ్ చిరంజీవి విజయ్ అనిల్ శివ జగదీష్ శ్రీకాంత్ శీను నరేష్ ప్రభాస్ తదితరులు పాల్గొన్నారు

# ఇందిరమ్మ కమిటీల ఎంపికలు రాజకీయ జోక్యం తగదు

## కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కంబాలపల్లి ఆనంద్



పీ.ఏ.పల్లి అక్టోబర్ 24 వార్త మిర్రర్ ::ఇందిరమ్మ కమిటీల ఎంపికలో రాజకీయ జోక్యం వద్దని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కంబాలపల్లి ఆనంద్ అన్నారు. పీ.ఏ.పల్లి మండలంలోని పుట్టంగండి గ్రామంలో గురువారం నాడు మూడవత్ చంద్రు నాయక్ అధ్యక్షతన నిర్వహించిన సిపిఎం గ్రామ శాఖ మహాసభ ను నిర్వహించారు. ఈ మహాసభను ఉద్దేశించి కంబాలపల్లి ఆనంద్ మాట్లాడుతూ గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం సైతం డబుల్ బెడ్ రూమ్ దళిత బంధు ఇతర సంక్షేమ పథకాలను అందజేసే విషయములో రాజకీయ జోక్యం వల్ల ప్రజలకు దూరమైన విషయం అందరికి తెలుసు అని అలాంటి తప్పిదాలను కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తే ప్రజలకు దూరం అవుతారని వారు అన్నారు.రాజకీయ జోక్యం లేకుండా గ్రామసభల ద్వారా ఇందిరమ్మ కమిటీలను నియమించాలన్నారు. పుట్టంగండి గ్రామంలో 265 సర్వే నెంబర్లు పట్టాలు పొందిన 115 ఎకరాల సాగు భూములను నిషేధిత జాబితాలో గత ప్రభుత్వం ధరణి పేరుతో పెట్టిందని వారు తెలిపారు.నిషేధిత జాబితాలో పెట్టడం వల్ల బ్యాంకు రుణాలు రైతుబంధు ఇతర సబ్సిడీ రాకుండా పోయినాయిని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే నిషేధిత జాబితా నుండి తొలగించి బ్యాంకు రుణాలు రైతుబంధు ఇతర సబ్సిడీ వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులు కోరారు. అనంతరం గ్రామసభలో గ్రామ నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది.గ్రామ కార్యదర్శిగా మూడవ చంద్రు నాయక్ కమిటీ సభ్యులు శంకర్ రామకోటి అంజయ్య వెంకట రాములు ఎం ఆసి విజయ బిచ్చ ఎం.శంకర్ తావు ఎన్నుకోవడం జరిగింది.



## మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి నిలి మర్యాద పూర్వకంగా కలిసి.. చిగురింత పారిజాత నర్సింహారెడ్డి

వార్త మిర్రర్ ( రంగారెడ్డి జిల్లా ప్రతినిధి ) .. అక్టోబర్ 23 = గురువారం మంత్రుల క్యాంపు కార్యాలయంలో రోడ్లు మరియు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి నిలి మర్యాద పూర్వకంగా కలిసి అల్మాస్ గూడా నుండి గుర్రంగుడా గ్రామానికి వెళ్ళే రోడ్డు యొక్క విస్తరణ సుమారు 5కోట్ల రూపాయలతో మంజూరు చేయాలని కోరుతూ లేఖను అందజేసిన లిటీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి ఈ కార్యక్రమం లోమహేశ్వరం నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బోయపల్లి రాఘవేందర్ రెడ్డి, దిండు శ్రీనివాస్ గౌడ్ తదితరులు




## దాతృత్వం చాటుకుంటున్న లయన్స్ క్లబ్ సభ్యులు

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి అక్టోబర్ 24

సేవే లక్ష్యంగా పనిచేస్తున్న చౌటుప్పల్ లయన్స్ క్లబ్ సభ్యులు మరోసారి తన దాతృత్వాన్ని చాటుకున్నారు.చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని గల లింగారెడ్డిగూడెం గ్రామానికి చెందిన ఊదరి ఊశయ్య-యాదమ్మ దంపతుల కుమార్తె ఊదరి రమణ గత కొంతకాలంగా కండరాల క్షీణిత వ్యాధితో బాధపడుతున్న విషయం తెలుసుకున్న చౌటుప్పల్ లయన్స్ క్లబ్ ఆఫ్ చౌటుప్పల్ చారిటబుల్ ట్రస్టు చైర్మన్ ప్రకాష్ గుప్త ఆధ్వర్యంలో సుమారు రూ"12 వేల విలువైన నిత్యవసర సరుకులను జోనల్ చైర్మన్ నాంపల్లి రమేష్ గుప్తా చేతుల మీదుగా రమణ కుటుంబ సభ్యులకు గురువారం అందజేశారు. పేదరికంతో అంతుచిక్కని వ్యాధితో బాధపడుతున్న వారితోపాటు, పేద విద్యార్థులకు సైతం లయన్స్ క్లబ్ అండగా ఉంటుందని లయన్స్ క్లబ్ సభ్యులు పేర్కొన్నారు.భవిష్యత్తులో పేదవారికి సేవలందించుటకు ఎల్లప్పుడు ముందుంటామని తెలిపారు.నిత్యవసర సరుకులు అందజేసిన క్లబ్ సభ్యులకు కుటుంబ సభ్యులు, గ్రామస్తులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు కోసనం రామ్ రెడ్డి, ట్రెజరర్ అక్తర్ పాషా, నల్గొండ జిల్లా డిసీ మెంబర్స్ గోశిక కరుణాకర్, మొగుదాల రమేష్ గౌడ్, క్లబ్ సభ్యులు కాసుల వెంకటేష్ గౌడ్, చిలువేరు మంగయ్య, సురోజు సత్యనారాయణ చారి, నాయకులు ఉష్కాగుల శ్రీను, మోగుదాల వెంకటేశం గౌడ్, సత్తయ్య, నరసింహ తదితరులు పాల్గొన్నారు.




## లయన్స్ క్లబ్ పోలీసుల రక్తదాన శిబిరం

దేవరకొండ అక్టోబర్ 24 వార్త మిర్రర్:

పోలీసుల అమరవీరుల దినోత్సవం అక్టోబర్ 21 పురస్కరించుకొని దేవరకొండ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని గురువారం స్థానిక లయన్స్ భవన్లో డి.ఎస్.పి గిరిబాబు , లయన్స్ క్లబ్ ప్రెసిడెంప్రెసిడెంట్ వస్కుల సత్యనారాయణ ప్రారంభించారు. వంద కి పైగా దాతలు రక్తము అందించగా వారికి సర్టిఫికెట్లు అందించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రక్తాన్ని ఎవరు తయారు చేయలేరని ఆపద లో సమాజంలో రక్తం అందక ఎందరో ప్రాణాలు కోల్పోతున్నారని దేవరకొండ ప్రాంతాలలో రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోతున్నారని గర్భిణీలకు సైతం మొత్తం అందక తల్లి బిడ్డ మరణించిన సంఘటనలు ఉన్నాయని దానిని దృష్టిలో ఉంచుకొని లయన్స్ క్లబ్ పోలీసుల సహకారంతో అమరవీరుల సంస్కరణ దినోత్సవం పురస్కరించుకొని రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు.ఈ కార్యక్రమంలో దేవరకొండ డిఎస్పి గిరిబాబు, లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ వస్కుల సత్యనారాయణ జోన్ చైర్మన్ వన%శీ% బిక్షమయ్య, సెక్రటరీ సముద్రాల ప్రభాకర్, కోశాధికారి చిలుకూరి నిరంజన్ లయన్ ఎం జె ఎఫ్ గాజుల రాజేష్, ఎం జె ఎఫ్ డాక్టర్ పిజే శాంసన్, చీదేళ్ల వెంకటేశ్వర్లు , పగిడిమర్రి శ్రీనివాసులు, తిప్పర్తి రుక్మారెడ్డి, వనం శ్రీనివాసులు ,నీల బుచ్చయ్య కుంచకూరి లక్ష్మణ్ కర్నాటి గోవర్ధన్, లకుమారపు మల్లయ్య, దేవరకొండ సీఐ నరసింహులు దేవరకొండ రూరల్ సీఐ సురేష్, కొండపల్లి సిఐ ధనంజయ, నాంపల్లి సిఐ నవీన్ కుమార్, ఎస్సైలు అజ్మీరా రమేష్, కోటేశ్వర్, విల్సన్ ,వెంకటయ్య ,సతీష్, రాజు, హరి, తదితరులు పాల్గొన్నారు.



## రావిర్యాల పెద్ద చెరువు కట్ట పైన జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించిన..సబితా

వార్త మిర్రర్ ( రంగారెడ్డి జిల్లా ప్రతినిధి ) .. అక్టోబర్ 23 = గత ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో మంజూరైన నిధులతో మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ మున్సిపాలిటీ పరిధిలోని రావిర్యాల పెద్ద చెరువు కట్ట పైన జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించిన మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గ శాసనసభ్యురాలు పి.సబితా ఇంద్రారెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ :-గత ప్రభుత్వ హయాంలోని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మంజూరు చేసినటువంటి నిధుల్లో భాగంగా చెరువుల సుందరీ కరణ కొరకు నిధులు మంజూరు చేయడం జరిగిందని అట్టి నిధులను అడ్డుకోవడం వల్ల నేడు అన్ని పనులు కూడా అసంపూర్తిగా మిగిలిపోయాయని అంతేకాకుండా నియోజకవర్గ అభివృద్ధి కోసం మంజూరైన నిధులు కూడా అడ్డుకోవడం వల్ల నియోజకవర్గంలో ప్రతి గ్రామంలోని మౌలిక సదుపాయాలను దృష్టిలో పెట్టుకొని ఆనాటి ముఖ్యమంత్రి కేసీఆర్ నిధులు మంజూరు చేస్తే ఈనాడు ముఖ్య మంత్రి మంజూరైన నిధులన్ని కూడా అడ్డుకోవడం జరిగిందని దయచేసి గత ప్రభుత్వం ఆనాడు కేటాయించిన నిధులు తక్షణమే మంజూరు చేయాలని, అభివృద్ధిని అడ్డుకోవద్దని కాంగ్రెస్ ప్రభుత్వానికి సరికాదని, రేవంత్ సర్కార్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రజాప్రతినిధులు మహిళా నాయకురాలు తదితరులు పాల్గొన్నారు



## ప్రెస్ ఫోటోగ్రాఫర్ నాగయ్య కుటుంబానికి ఆసరాగా స్పందించి 2 లక్షల 26వేల ఆర్థిక సహాయం

మిర్యాలగూడ అక్టోబర్ 24:-( వార్త మిర్రర్) ప్రెస్ ఫోటోగ్రాఫర్ పి.నాగయ్య పార్థివ దేహానికి నివాళులు అర్పించిన ప్రజా ప్రతినిధులు, జర్నలిస్టు సంఘాలు, ఇతరులు నివాళులు అర్పించారు. నిరుపేద అయిన ప్రెస్ ఫోటోగ్రాఫర్ మృతి పట్ల ఆయన కుటుంబ సభ్యులకు స్థానిక ఎమ్మెల్యే, ఇతర నాయకులు, విలేకరులు రూ. 2.26లక్షలు అందించారు. మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ కుటుంబ సభ్యులను పరామర్శించి లక్ష రూపాయల మేర సహాయమందించారు. ఆయన కుటుంబ సభ్యులకు అండగా ఉంటానని ధైర్యం చెప్పారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు టీ. అర్జున్, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు. అదేవిధంగా మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు తనయుడు సిద్ధార్థ రూ.25వెలు, రూరల్ ఎస్ఐ లోకేష్ రూ.5వేలు, జర్నలిస్టులు, ఇతరులు ‘కలిసి ఒక లక్ష ఒక వెయ్యి రూపాయల ఆర్థిక సహాయమందించారు. మాజీ ఎమ్మెల్యేలు తిప్పన విజయసింహారెడ్డీ, జూలకంటి రంగారెడ్డిలు, జర్నలిస్టులు మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు.



## మేడ్చల్ జిల్లా మహాసభ అధ్యక్ష కార్యదర్శులకు సన్మానం

కాప్రా,వార్త మిర్రర్,అక్టోబర్ 24: మేడ్చల్-మల్కాజ్గిరి జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్ష కార్యదర్శులుగా ఎన్నికైన బెలిదే రమేష్ గుప్తా,బచ్చు నగేష్ గుప్తాలను తులసి భవన్ శ్రీ వాసవి ఆర్యవైశ్య నిత్య అన్నదాన సత్రం షిరిడి అదనపు కార్యదర్శి బెల్దే వెంకటేష్ (వెంకన్న),పిఆర్ఓ కాసం వెంకట హరి గుప్తాలు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.జిల్లాలోని ఆర్యవైశ్యులను ఏకతాటిపైకి తీసుకువచ్చి అన్ని రంగాల్లో రాణించేలా కృషి చేయాలని కోరారు. సంక్షేమం,అభ్యున్నతి,రాజకీయాల్లో కీలక పాత్ర పోషించేలా కృషి చేయాలి అన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారం కొరకు మీట్ యువర్ ఎస్పీ

### - చింతపల్లి పోలీస్ స్టేషన్లో అందుబాటులో ఎస్పి శరత్ చంద్ర పవార్ ఐపిఎస్



చింతపల్లి అక్టోబర్ 24 వార్త మిర్రర్ ::::::::

ప్రజా సమస్యల పరిష్కారం కొరకు ప్రజల వద్దకు వెళ్లి పరిష్కరించే దిశగా రేపు చింతపల్లి పోలీసు స్టేషన్లో ఉదయం 11.00 గంటలకు మీట్ యువర్ యస్పి కార్యక్రమాన్ని నిర్వహించానున్నారని జిల్లా ఎస్పి గారు ఒక ప్రకటనలో తెలిపారు. బాధితుల యొక్క ఫిర్యాదులను పోలీసు స్టేషన్లలోనే పరిశీలించి సత్వర న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. కావున ఆ మండల పరిధిలోని ప్రజలు తమ సమస్యల గురించి ఎస్పి గారిని స్వయంగా కలిసి దరఖాస్తులు సమర్పించేందుకు ఈ యొక్క అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



## సాధారణ ప్రసవాల కోసం వైద్యులు కృషి చేయాలి

### - ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి అక్టోబర్ 24

రాయికల్ పట్టణ ప్రభుత్వ ఆసుపత్రిలో ఆసుపత్రి అభివృద్ధి సొసైటీ కమిటీ (హెచ్డీఎస్ )సమావేశం లో పాల్గొన్న జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్. అనంతరం 317 జీవో ద్వారా తమకు అన్యాయం జరిగింది అని ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ కి వినతి పత్రాన్ని అందజేసిన నర్సింగ్ సిబ్బంది, సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద మధ్యతరగతి ప్రజలకు నాణ్యమైన వైద్యమందించడానికి ప్రభుత్వం కృషి చేస్తుంది..జిల్లా కేంద్రం లో మెడికల్ కాలేజి,సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఏర్పాటు తో నాణ్యమైన వైద్యం అందుబాటులోకి రానుంది. జగిత్యాల నియోజకవర్గం లో నాణ్యమైన వైద్య సేవలు అందించడానికి తన వంతుగా కృషి చేస్తా..సాధారణ ప్రసవాల కోసం వైద్యులు కృషి చేయాలి...ఒపి, ఐపి సేవలు కూడా బాగున్నాయి. ఆసుపత్రి సేవలు సంతృప్తికరంగా ఉన్నాయి. ఆసుపత్రిని విస్తరించాల్సిన అవసరం ఉంది. ఆసుపత్రిలో ఆపరేషన్ థియేటర్,బెడ్ల సదుపాయం,కొన్ని మరమ్మత్తులు చేయాల్సిన అవసరం ఉంది. అనిమల్ కేర్ సెంటర్ ను జగిత్యాల లో ప్రారంభించు కున్నాము.. కుక్క కాటు అంబంధించిన కేసులు కూడా అధికంగా వస్తున్నాయి.. ఆంటీ రేబిస్ ఎల్లప్పుడూ ఉండేలా చూసుకోవాలి.. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మోర హనుమండ్లు, కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, వైస్ చైర్మన్ రమాదేవి, డీసిహెచ్ఎస్ డా.రామకృష్ణ, మెడికల్ ఆఫీసర్ డా.శశి కాంత్ రెడ్డి, డా. రజిత, తహసీల్దార్ ఖయ్యూమ్, వైద్యులు, ఆసుపత్రి సిబ్బంది, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ‘ పల్లా ‘ హామీ.

విశాఖపట్నం వార్త మిర్రర్ వర్కింగ్ జర్నలిస్టు ఎదుర్కొంటున్న అన్ని సమస్యల పరిష్కారానికి తమ ప్రభుత్వం చొరవ తీసుకుంటుందని, పెండింగ్లో ఉన్న ఇండ్ల స్థలాల సమస్యతో పాటు ఇతర సమస్యలపైనా ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందని రాష్ట్ర టీడీపి అధ్యక్షులు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు హామీ ఇచ్చారు. గాజువాకలో జరిగిన ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ గాజువాక ప్రాంతీయ సమావేశానికి ముఖ్య అతిథిగా ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎపీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు, జిల్లా అధ్యక్షుడు నారాయణ్ జర్నలిస్టుల సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు దీనిపై పల్లా శ్రీనివాసరావు స్పందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో జర్నలిస్టుల సమస్యలపై కూటమి ప్రభుత్వం గతంలో ఇచ్చిన హామీలను అమలు చేస్తామని అన్నారు. జర్నలిస్టుల అక్రిడేషన్ కమిటీలలో యూనియన్ లకు ప్రాతినిధ్యం కల్పించేలా చర్యలు చేపడతామని అన్నారు. జర్నలిస్ట్ ల పెన్షన్ స్కీమ్ విషయంతో పాటు ఇండ్ల స్థలాలు, అక్రిడిటేషన్ నిభందనల అంశాన్ని పరిశీలించి తగు న్యాయం చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఎంతో కాలంగా పెండింగ్ లో వున్న విశాఖలోని 2005 సంఘం ఇండ్ల స్థలాల అంశంపై తనకు పూర్తి అవగాహన ఉందని, ఈ అంశంపై కూడా న్యాయ నిపుణుల అభిప్రాయం మేరకు తదుపరి చర్యలపై అధికారులతో చర్చించి సానుకూల నిర్ణయం తీసుకుంటామని, స్థలం డవలప్ మెంట్ వంటి పనులను ఈ లోపు పూర్తి చేసుకోవాలని సూచించారు. గాజువాక ప్రాంత జర్నలిస్టులకు అన్ని వేళలా అండగా ఉంటానని అన్నారు. ఈ సందర్భంగా గాజువాక ప్రాంత నూతన



కమిటీ గౌరవ అధ్యక్షుడు నారాయణరావు, అధ్యక్షుడు పితాని సూర్య ప్రసాద్, ఉపాధ్యక్షులు గిరిబాబు, రమణా రావు, కార్యదర్శి ఎన్. నాయుడు బాబు, ట్రెజరర్ జి రాంబాబు, ఆర్గనైజింగ్ సెక్రటరీలు బద్ది శిరీష, బాలు, జాయింట్ సెక్రటరీలు జి. రాజు, ఎండి సిద్దిక్, బాలు, సంతోష్ లతో బాటు గౌరవ సలహాదారులు ఎస్ జగదీష్, ఎం. కామేశ్వరరావు, ఎల్. రాజు, కె సూర్య ప్రసాద్ తో బాటు కార్య వర్గ సభ్యులను ఎమ్మెల్యే సత్కరించారు.

# జనం జగన్ నే కోరుకుంటున్నారు

### - సూపర్ సిక్స్ లో ఒక్క సిక్స్ కూడా కొట్ట లేదు

### - కానరాని మత్స్య కార భరోసా

### - మాజీ సిఎం జగన్ తో భేటీ అయిన మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి

విశాఖపట్నం వార్త మిర్రర్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రజలు మళ్ళీ వైసిపి అధినేత జగన్ మోహన్ రెడ్డి పాలననే కోరుకుంటున్నారు అని విశాఖ దక్షిణ నియోజక వర్గం మాజీ ఎమ్మెల్యే వాసు పల్లి గణేష్ కుమార్ స్పష్టం చేశారు. ఈ మేరకు ఆయన గురువారం మాజీ సిఎం జగన్ మోహన్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసి, పలు విషయాలు చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజలు కూటమి ప్రభుత్వం పాలన, జగన్ పాలనను బేరీజు వేసుకుని ఆందోళన చెందుతున్నారు అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీల్లో ఇప్పటి వరకు ఒక్క సిక్స్ కూడా కొట్ట లేదు అని ఆయన ఎద్దేవా చేశారు. అలాగే, మార్చి 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు పథకం అన్నారు అని, ఎప్పుడు అమలు చేస్తారో తెలీని దుస్థితి నెలకొంది అన్నారు. తెలంగాణ, కర్నాటక రాష్ట్రాల్లో ఉచిత బస్సు పథకం వల్ల ఆర్టీసీ కుదేలు అవ్వడం తో చంద్ర బాబు నాయుడు ఈ పథకం విషయంలో యు టర్న్ తీసుకున్నా ఆశ్చర్యం లేదు అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంకా నిరుపేద మత్స్య కారులకు భరోసా కోసం ఎదురు చూపులే మిగిలాయి అని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో మహిళలు, చిన్నారులు మీద రోజురోజు కి దాడులు పెరిగిపోతున్నాయి అని ఆందోళన వ్యక్తం చేశారు. సాక్షాత్తు, మహిళా హెూం మంత్రి హయాంలో అత్యాచారాలు, దాడులు పెరగడం అన్యాయం అని దుయ్య బట్టారు. రాష్ట్రంలో కొత్త రేషన్ కార్డులు పించన్లు ఇచ్చే దిక్కు లేకుండా పోయింది అన్నారు. ఆటో డ్రైవర్లు, టైలర్లు , మహిళలు, పెద ప్రజలు గత వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో



పలు పథకాలు కింద ప్రయోజనం పొందారు అని గుర్తు చేశారు. విజయ నగర జిల్లా గుర్ల మండలంలో అతిసార వల్ల 13 మంది చనిపోవడం దురదృష్ట కరం అన్నారు. గ్రామాల్లో పారిశుధ్యం క్షీణిస్తుంది అన్నారు. ప్రాణ త్యాగాలతో సాధించుకున్న స్టీల్ ప్లాంట్ భవిష్యత్ ప్రశ్నార్థకంగా మారుతోంది అన్నారు. కూటమి ప్రభుత్వం ఈ విషయమై స్పష్టమైన హామీ ఇవ్వలేక పోతుంది అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ హయాంలో విశాఖ కార్య నిర్వాహక రాజధానిగా చేయడానికి బాటలు వేసిన ప్పటికి కూటమి తూట్లు పొడిచి ఉత్తరాంధ్ర



## సికింద్రాబాద్ మహమ్మద్ గూడా శ్రీనివాస్ నగర్ సెక్షన్ పరిధిలో ఆకస్మిక తనిఖీ చేసిన జలమండలి ఎండి అశోక్ రెడ్డి

సికింద్రాబాద్, వార్త మిర్రర్ అక్టోబర్ 24... సీవరేజ్ పైప్ లైన్ల వ్యర్థాల తొలగింపు.. ఇంటింటా ఇంకుడు గుంతల నిర్మాణం 90 రోజుల ప్రత్యేక కార్యాచరణ కార్యక్రమంలో భాగంగా జలమండలి ఎండి కె. అశోక్ రెడ్డి,డిఓపి వన్ కె. విజయ రావు, మారేడ్ పల్లి జిఎం వినోద్ కుమార్, సిజిఎం ప్రభు, మేనేజర్ నవ్య అధికారులతో కలిసి గురువారం సికింద్రాబాద్ నియోజకవర్గ పరిధిలోని మహమ్మద్ గుడా, శ్రీనివాస్ నగర్ సెక్షన్ పరిధిలో ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎండి అశోక్ రెడ్డి మాట్లాడుతూ 90 రోజుల ప్రత్యేక కార్యాచరణలో భాగంగా చాలా కాలం నుంచి పైప్లైన్లలో పేరుకుపోయిన వ్యర్థాల తొలగింపు కార్యక్రమాన్ని విస్తృతంగా చేపట్టడం జరిగిందన్నారు. ఎలాంటి ఫిర్యాదులు ఉన్న తమకు తెలియజేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన వివిధ ప్రాంతాల్లో పర్యటించి స్థానిక డ్రైనేజీ, పైపులైన్ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఖాళీ స్థలాల్లో పేరుకుపోయిన వ్యర్థాలను శుభ్రం చేయించడం జరిగిందన్నారు.




## మహిళ ఉద్యోగిలకు కౌన్సిలింగ్

మందమర్రి అక్టోబర్ 24: వార్త మిర్రర్ ప్రతినిధి సింగరేణి యాజమాన్యం ఇటీవల విడుదల చేసిన ఉత్తర్వులకు మహిళా బదిలీ వర్కర్లు, జనరల్ మజ్దూర్ లను సర్ఫేస్ లో వివిధ డెసిగ్నేషన్లో నియమించేందుకు గురువారం ఏరియాలోని మహిళా ఉద్యోగినీలకు సింగరేణి అధికారులు కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ మేరకు గురువారం ఏరియాలోని శాంతిఖని గనిలో పనిచేస్తున్న మహిళ బదిలీ వర్కర్లు, జనరల్ మజ్దూర్లకు కమిటీ సభ్యులైన ఏరియా ఎస్ఓటు జిఎం రాజేశ్వర్ రెడ్డి, ఏరియా పర్సనల్ మేనేజర్ శ్యాంసుందర్, ఐఇడి డిజిఎం రాజన్న, రామకృష్ణాపూర్ సింగరేణి ఏరియా ఆసుపత్రి వైద్యురాలు డాక్టర్ ఏ జయవాణి లు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ, మహిళా బదిలీ వర్కర్లు, జనరల్ మజ్దూర్లకు ఎంచుకున్న ఉద్యోగాలకు అనుగుణంగా వారికి తగిన శిక్షణ అందించి, అనంతరం సంబంధిత ఉద్యోగాలకు పంపించడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని మహిళా జనరల్ మజ్దూర్లు, బదిలీ వర్కర్లు ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏరియా డివైపిఎం సత్యబోస్, ఏరియా పర్సనల్ విభాగం కార్యాలయ సూపరింటెండెంట్ రాజలింగు లు పాల్గొన్నారు.

## పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే గణబాబు ఆయన ఆదేశాలతొ ప్రకాష్ నగర్,మల్కాపురం ఏరియాలో స్పీడ్ బ్రేకర్లను వేయడం జరిగింది .




విశాఖపట్నం వార్త మిర్రర్ 62వ వార్డు ప్రజలు కోరిక మేరకు స్పీడ్ బ్రేకర్ల సమస్యను తెలియజేసిన వెంటనే పశ్చిమ నియోజకవర్గం శాసనసభ్యులు గణబాబు సంబంధిత అధికారులతో మాట్లాడారు, ఆయన ఆదేశాలతొ ప్రకాష్ నగర్ ఏరియాలో స్పీడ్ బ్రేకర్లను వేయడం జరిగింది... ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి నీలాపు జోగి, వార్డ్ తెలుగుదేశం నాయకులు కూడా పాల్గొన్నారు.



## కిష్టంపేట లో ఘనంగా బొంబాయి పోచమ్మ విగ్రహ ప్రతిష్ట

### వైభవంగా కొనసాగుతున్న మహొూత్సవాలు

### బోనాలతో ఊరేగింపు నిర్వహించిన మహిళలు, గ్రామస్తులు

### అమ్మవారి సన్నిధిలో పూజా కార్యక్రమాలు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి అక్టోబర్ 24

జగిత్యాల జిల్లా రాయికల్ మండల పరిధిలోని కిష్టంపేట గ్రామంలో బొంబాయి పోచమ్మ ఆలయంలో గురువారం రోజున పోచమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ ఘనంగా నిర్వహించారు. సంప్రదాయ వాయిద్యాలతో గ్రామం లోని ఆంజనేయ స్వామి ఆలయం నుండి అమ్మవారిని గ్రామంలోని నూతనంగా నిర్మించిన పోచమ్మ ఆలయం వరకు గ్రామస్తులు ఊరేగింపు నిర్వహించారు. గ్రామం లోని ప్రతి ఇంటి నుండి మహిళలు మంగళహారతులు తో, బోనాలు ఎత్తుకొని ఆలయానికి చేరుకుని అమ్మవారికి ఇంటి బోనాన్ని, నైవేద్యాలు సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ కుమార్, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, మాజి జడ్ పి చైర్మన్ దావా వసంత సురేష్, బీజేపీ నాయకురాలు భోగ శ్రావణి, గ్రామ మాజీ సర్పంచులు, మాజి ఎంపిటిసి లు, మాజీ ఉపసర్పంచ్, మాజీ వార్డ్ మెంబర్లు, గ్రామ నాయకులు అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం పోచమ్మ సన్నిధిలో కలశపూజలు నిర్వహించారు. అనంతరం మాజీ సర్పంచ్ ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ చేశారు.



## ఆర్యస్ డెంటల్ ఆసుపత్రిని ఎమ్మెల్యే బండారి

కాప్రా,వార్త మిర్రర్,అక్టోబర్ 24:డాక్టర్ ఏఎస్ రావునగర్ డివిజన్ ??పరిధిలోని డాక్టర్ ఆర్యస్ డెంటల్ హాస్పిటల్ వెర్టెక్స్ కాంప్లెక్స్ లో స్థానిక కార్పొరేటర్ శిరీషా సోమశేఖర్ రెడ్డితో కలిసి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రారంభించారు.ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించడంలో భాగంగా ఏర్పాటు చేసిన డెంటల్ హాస్పిటల్ను ప్రారంభించడం పట్ల ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హర్షం వ్యక్తం చేశారు.అతి తక్కువ రుసుముతో వైద్యం అందిస్తున్న వైద్యురాలిని అభినందించారు.దంతవైద్యం కోసం వచ్చే వారికి అందుబాటులో ఉండి మంచి పేరు తెచ్చుకోవాలని డాక్టర్ ఆర్యస్ డెంటల్ హాస్పిటల్ యాజమాన్యాన్ని అభినందించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు సోమశేఖర్‌రెడ్డి, డాక్టర్ ఏఎస్ రావునగర్ డివిజన్ ??మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు,పావని,కాసం వెంకట హరి,రమణ గురు స్వామి గుప్త తదితరులు పాల్గొన్నారు.